# కొమ్మిడి మహేంద్రరెడ్డి

## వెండిమెట్టెలు




"దొర...దొర్సాని నిజంగా దేవుండ్లనే లచ్చిమీ! ఆ కాలంలనె రొండువేలు కట్టి మా అయ్యను ఎట్టిసాకిరి నుంచి యిడిపిచ్చి, నాలు గేలిచ్చి అక్క పెండ్లి చేసింరు. నన్నుసూడు! నేను చేసేదేందని...? నాల్గు చెట్లకు నీల్లు పొయ్యడం...బాబులను బడికి తీస్కపొయ్యి, తీస్కరావడం. గంతదానికె తిండీ, బట్ట... వుండనీకె ఒక అర్రా యిచ్చి, నెలకు యాభై చేతుల బెడ్తున్నారు... మన పెండ్లికి పుస్తె మట్టెలు చేయిచ్చింరు. ఈ కాలంల గివన్ని ఎవరు చేస్తరే...? అందుకనే......"

".....యెల్లంగనే అల్లకాల్లనుమొక్కాలె. గంతె కద...? ఎన్నిసార్లు చెప్తవయ్యి...గా ఒక్కమాట చెప్పనీకె ఈ కతంత నూరుసార్లు యినిపియ్యాలెన...నీకు దేవుండ్లయితె నాకు మాత్రం కార..." అప్పటికి పదోసారి చెప్పకు పోతూన్న భర్త వాక్ప్రవాహానికి అడ్డు పడి చిరునవ్వుతో అంది లచ్చిమీ.

భార్య మాటలకు తనూ నవ్వాడు సత్తయ్య.

అసలు వారిది నగరానికి వందమైళ్ళ దూరంలో వున్న నెక్కొండ గ్రామం. ఆవూరి రెడ్డిగారి పెద్దబ్బాయి హైదరాబాదులో గవర్న మెంటు ఆఫీసరు. లంకంత యిల్లు, కారు... నౌకర్లూ...

"దొరా. మా వోణ్ణి నీ దగ్గెరుంచుకోని ఒక తొవ్వ సూపెట్టు. యీ వూర్లెవుంటె ఆడూ నా లెక్కనే అయితాడు..." ముసలి మల్లయ్య ఒక నాడు బ్రతిమాలుకోవడంతో కాదనలేక పోయాడు రెడ్డిగారు.

"రమ్మనండి...ఏదో ఒక పని చూసుకుం టాడు!" వసంతమ్మ కూడా బలపరిచిన తర్వాత ఆ సమస్య అంతటితో తీరిపోయింది. నాలుగురోజుల తర్వాత వారితోపాటు హైదరా బాదు చేరుకున్నాడు సత్తయ్య.

ఇంటి ఆవరణలోని రకరకాల పూలమొక్క లను జాగ్రత్తగా చూసుకోవడం... ఇద్దరు బాబులను రిక్షాలోకూర్చోబెట్టుకుని స్కూలుకు తీసుకువెళ్ళడం, సాయంత్రాల్లో ఆడించడం ... సెలవు రోజుల్లో షికార్లు తిప్పడం ఇవి చేయవలసిన పనులు.

ఏడాది తర్వాత పెళ్ళికూడా కుదిరినప్పుడు, మంగళసూత్రాలూ... మట్టెలూ చేయించి రెండు వందలు చేతిలో పెట్టింది వసంతమ్మ... "పెళ్ళాన్ని కూడా వెంటే తీసుకుని వచ్చెయ్యి. నాకూ కాస్తతోడుగా వుంటుంది...!" ఆప్యా యంగా అంది.

"అందరూ యిల్లా లెక్కనె వుంటె మను షులు దేవున్ని మర్చిపోతరేమోనయ్యా...

## ఎరేంజ్‌డ్ ఎస్కేప్

ఓ యువకుడు తన ప్రియురాలిని తీసుకుని రహస్యంగా రైల్వేస్టేషన్‌కు పారిపోయి వచ్చాడు. తీరాటాక్సీదిగి డ్రైవర్‌కి డబ్బివ్వబోతూంటే "అక్కర్లేదు సార్! ఆమె తండ్రిగారు నాకు ముందే డబ్బిచ్చారు." అన్నాడువాడు.

అందుకే ఆయన మంచోళ్లను చాల తక్వ పుట్టిస్తడు..."

తమ యజమానుల గురించి భర్తనోటివెంట ఒకటికి పదిమార్లు విన్నాక, ఏదో రహస్యం తెలుసుకున్నదానిలా అంది లచ్చిమి చివరికి...

* * *

"ఏమోయ్ కొత్తపెళ్ళికొడుకా...ఇదేనా రావడం...!" సోఫాలోంచి లేస్తూ, అతడొక నౌకరనే విషయాన్ని కూడా ఆ సమయంలో మర్చిపోయి సాదరంగా ఆహ్వానించాడు రెడ్డిగారు. పక్కనే వున్న వసంతమ్మ కూడా చిరునవ్వుతో లేచింది.

నమ్రతగా వారి పాదాలను తాకారు దంపతులిద్దరూ...

అంతే! కళ్ళు తళుక్కుమన్నాయి. ఇద్దరి చూపులూ అమ్మగారి కాళ్ళకు అతుక్కుపోయినయి. సుస్నితమైన ఆ పచ్చని పాదాలకు మరింత శోభసంతరించి పెట్టిన ఆ నాజూకు ఎర్రని చెప్పుల మెరుపు సత్తయ్య గుండెల్లోకి విద్యుల్లతలా సర్రున దూసుకుపోయింది. నెమ్మదిగా...అతి నెమ్మదిగా తలనే మాత్రం కదిలించకుండానే భార్యవైపు దృష్టిసారించాడు కనుకొసల్లోంచి.

ఆ చెప్పులకేసితదేకంగా... అపురూపంగా చూస్తూ తనను తానే మర్చిపోయిన స్థితిలో ఉంది లచ్చిమికూడా.

"లేవండర్రా...పిచ్చి వెధవల్లారా! లేవండి!" ఆప్యాయత మిళితమైన కంఠంతో అంటూ బలవంతంగా లేపి పదిరూపాయల కాగితం అందించింది వసంతమ్మ... "అలా వెళ్ళి ఏదయినా సినిమా చూడండి...!" అంటూ.

బయటకు వచ్చాక, తమ గదికి వెళ్ళేంత వరకు కూడా నిశ్శబ్దంగా...ఎవరిఆలోచనల్లో వారుండిపోయారు ఇద్దరూ.

అబ్బ ఎంత గొప్పగా ఉన్నయో! అవి తొడుక్కుంటే లచ్చిమి పాదాలుకూడా ధగధగా మెరిసిపోవూ...ఛ! ఎర్రోన్ని! దొర్సానిచ్చిన రెండు వందల్లో కనీసం ఇరవై అయినా మిగిలెయ్యలేదు...

యిన్నేండ్ల బతుకుల మొట్టమొదటిసారి అట్లాసుంటివి చూసింది. ఎంత దర్జానో...! తనకూ అట్లాసుంటివుంటే...? అప్రయత్నంగా పాదాలు చూసుకుంది లచ్చిమి. మసకవెన్నెల్లాంటి మట్టెలుతప్ప మరే ఆచ్ఛాదనా లేదు. అయినా తన పిచ్చిగాని...దొర్సానెక్కడ... తానెక్కడ! గీ ఆలోచన ఒచ్చుడే పాపం! కండ్లు పోతయి...వంగి మట్టెలు సర్దుకుంటున్న నెపంతో లెంపలేసుకుంది.

"లచ్చిమీ..." ఎదపై పడుకున్న భార్య వీపు నిమురుతూ పిలిచాడు సత్తయ్య ఆరాత్రి.

"ఊఁ..." కళ్ళుమూసుకునే పలికింది లచ్చిమి.

"దొర్సాని ఎట్ల వున్నదె...?"

"నువ్వు చెప్పినట్టు దేవతలెక్కనె వున్నది. సిన్మాకు పొమ్మని పది రూపాయలు కూడా యిచ్చింది. అవునూ...రేపు పోదామా...?" ఛాతీపైనుండి తలలేపి అంది.

"యింకెప్పుడన్నసూద్దాంగాని లచ్చిమీ..."

"ఏందయ్యా... ఏందో చెప్పరాదూ..."

"దొర్సాని ఎర్రచెప్పులు చూసినావే... ఆ పదిరూపాయలు పెట్టి నీకూ అట్లాసుంటివి కొందామనుకుంటున్న..."

ఆ మాటలు విన్నతర్వాత దొర్సాని పాదాలకు పారాణిలా అంటుకునివున్న ఎర్ర చెప్పులు కళ్ళలో కదుల్తూంటే వెన్ను జలదరించింది. నిజెంగన...? తాను యింటున్నది సచ్చెమా...? అయినా–

"అయినా పది రూపాలకు చెప్పులు ఒస్తయంటవా?" సందేహాన్ని బయటపెట్టింది.

నవ్వాడు సత్తయ్య..., "నాదగ్గెర యింకో అయిదున్నయి. పదగేనుకు ఒస్తయిలే...!" ధీమాగా అన్నాడు.

"గదేందయ్య... ఆ అయిదుగూడ ఖర్చుపెడ్తె నీ బీడీలెట్లా..." గాభరాగా అడిగింది లచ్చిమీసారి.

"అది ఎన్కసీరి సూసుకుందాంలేవె... ముందుగాల చెప్పులు కొందారి...నీకిష్టమె గద...?"

అడుగుతున్న భర్త గుండెల్లో ముఖం దాచుకుని తలవూపింది వేగంగా...

* * *

సాయంత్రం కావడం మూలాన కోఠీ అంతా విపరీతమైన కోలాహలంగా ఉంది.

"చెయ్యి పట్టుకో...ఆ గ మ యి త వు!" అంటూ సంభ్రమంగా దిక్కులు చూస్తున్న భార్య మణికట్టునొడిసిపట్టుకుని ముందుకు నడిచాడు సత్తయ్య.

ఎదురుగా 'బాటా' షాపు కనిపించింది. షోకేసులో ఎన్నోరకాల జోళ్లు...

"ఊఁహూఁ...ఎర్ర చెప్పులు లేవు..." అంటూ అక్కడి నుండి కదిలారు కాసేపు చూసినాక.

పక్కనే ఇంకో దుకాణం.

బయటనే పెట్టివున్న రకరకాల చెప్పులను కళ్ళు వెడల్పుచేసుకుని గమనిస్తున్న వారిని చూస్తూనే—

"ఆ పటేల్... యేంకావాలె?" సాయిబు న్నట్టున్నాడు...ముఖం నిండా నవ్వు పులుముకుని పిలిచాడు.

గమ్మత్తనిపించింది సత్తయ్యకు తనను ఆతడు 'పటేల్' అంటూంటే.

"నా పెండ్లానికి చెప్పులు కావాలె!" చెప్పాడు అదురుతున్న గుండెలను అదిమిపట్టుకుంటూ.

"బోలెడున్నయి...రండి!" ఇంకా నవ్వుతూనే లోపలికి తీసుకెళ్ళాడు షాపతను.

"ఏంచెప్పులు కావాలె...?" కుర్చీలో ముందుకు జరిగి ఇబ్బందిగా కూర్చున్న సత్త

## సరికొత్త సామెతలు

* పత్రికకు ఉత్తరం రాయలేనమ్మ-సినిమాకి కథ రాస్తానందట

* కామెంట్రీ అంతా విని కపిల్‌దేవ్ ఎవరని అడిగినట్టు

* ప్రారంభ సంచికలోనే "లార్జస్ట్ సర్క్యులేటెడ్" అని ప్రచురించినట్టు

* పాత సుత్తితో కొత్త దెబ్బ

* అక్షరం రాని వాడికి ఆలోచనలెక్కువ-చెత్త సినిమాకు పాటలెక్కువ

* ప్రతిపక్షాల మీద కోపం పత్రికల మీద చూపినట్టు

* నేటి గొంగళి పురుగులే రేపటి సీతాకోక చిలుకలు

—పి. యస్. విజయ్‌కుమార్
విశాఖపట్నం

య్యను అడిగాడు.

"ఎ[్ర]రచెప్పులు!" ఇద్దరూ ఒకేసారి చెప్పారు.

"అరే ఛోటే... సాథ్ నంబర్‌కా చెప్పల్ లా...!" అతడి కేకతో నాలుగయిదు డబ్బాలు పట్టుకుని ప్రత్యక్షమయాడు కుర్రవాడు.

అన్నీ ఎర్రచెప్పులే...జిగేల్‌మంటున్నయి.

ఒక్కొక్క జతను పాదానికి తొడిగి చూపిస్తూంటే, కరెంటుషాకు తాకినట్టయి ఒళ్లు ఝల్లుమంది. చివరికి ఒక జత సరిగ్గా అతికినట్టు సరిపోయింది. అప్పుడే పుట్టిన పసికందును చూస్తున్నట్టు తన్మయత్వంలో మునిగిపోయింది లచ్చిమి.

"ఇవి తీసుకో పటేల్... ఫస్‌కిలాస్ మాల్...!" చెప్పులను డబ్బాలో పెట్టి లచ్చిమి చేతికిస్తూ చెప్పాడు.

"ఎంత...?"

"తొంభై రూపాయలు... మీకని యెనభైకిస్తున్న...!"

క్రింద పడిపోతున్నట్టనిపించి కుర్చీని గట్టిగా పట్టుకున్నాడు సత్తయ్య. ఆ మాటలు వింటూనే చేతిలోని డబ్బాను నెమ్మదిగా క్రింద పెట్టేసింది లచ్చిమి.

"ఎనభయ్యా...?" ఇంకా షాక్ నుండి తేరుకోని సత్తయ్య విస్మయంగా అన్నాడు.

"యివి అక్కడివి... యిక్కడివి కావు.

కాన్పూర్‌కీ మాల్! పోనీ... యింకో పాంచ్ కమ్ చేసుకో...!"

"ఒద్దు సారూ...!" లేచాడిక సత్తయ్య ఆ మాటలు అంటూ.

లచ్చిమి ముఖంలోనయితే ఆఖరి నెత్తురు చుక్క కూడా పూర్తిగా యింకిపోయింది. భర్తతోపాటు లేచింది.

"యెంత యిస్తవుమల్ల!" ఇంకా అడుగుతున్నాడు అతడు.

"ఒద్దుసారూ...!" మళ్ళీ అదేమాట చెప్పాడు సత్తయ్య సిగ్గుతో కుచించుకుపోతూ.

"అరె బోల్నా...నీ వద్ద యెంత వుంది..!" అసహనంగా అడిగాడీమారు షాపతను.

"పదిగేను..." అతడివేపు చూడలేక ... ఎటోచూస్తూ చెప్పాడు.

"పంద్రా...?" అంటూంటే అతడి కనుబొమలు ఆశ్చర్యంగా పైకి లేచినయి, "ఛెల్ ...ఛెల్‌రే! పంద్రా పెట్టుకొని పెండ్లాంతోటి బజార్‌కు ఒచ్చినవ్...? వావ్వ ఛెల్... తర్కారి కొనుక్కొని ఇంటికి పో...!" అసహ్యంగా కసురుకుంటూంటే... ఒకరిద్దరు కిసుక్కున నవ్విన శబ్దం.

దుఃఖం ముంచుకు వచ్చింది ఇద్దరికీ... వెనకనుండి వరద వస్తున్నట్టు గబాగబా షాపులోంచి బయటపడ్డారు.

పది గజాల ఎడంగా వున్న మరో షాపులోకి పోబోయి టక్కున ఆగిపోయాడు సత్తయ్య.

"ఒద్దే లచ్చిమి... ఈ దుక్నంల బయటి దీసం దోర్సాండ్లున్నరు ... ఇంకో దాంట్ల సూద్దారి..."

పక్క నుండి తొంగి చూసింది లచ్చిమి.

గోధుమ వర్ణం వెంట్రుకలతో... ఎరుపూ, తెలుపూ కాని రంగులో వున్న ఇద్దరు చెప్పులు చూస్తున్నారు. భయమేసింది లచ్చిమికి మరోసారి చూడాలంటే... పరుగెత్తినట్టుగా భర్తను అనుసరించింది.

"అగో... యీ బండ్ల మీద కూడా వున్నాయి. అగ్గవుంటయేమో..." తోవడు బండ్ల మీద పేర్చి వున్న చెప్పులను చూస్తూ అంది.

సత్తయ్య కూడా అప్పటికే చూశాడు.

"అవునే... దుక్నాలల్ల అన్ని పిరమె! అడుగుదారి!"

"రా దొరా! చెప్పులు కావాలెనా?"మూరెడు కుర్రకు కట్టిన బట్టతో చెప్పుల మీద దుమ్ము దులుపుతూ పిలిచాడు బండతడు.

అతి మామూలుగా వున్న ఆ వ్యక్తిని... రోడ్డుపై బాహాటంగా, నలుగురిమధ్యనా వున్న ఆ బండిని చూస్తూంటే ఇంతకు ముందులా భయం వేయలేదు. ధైర్యమొచ్చింది ఇద్దరికీ.

'నా భార్యకు ఎర్ర చెప్పులు కావలె!" కాస్త గర్వంగానే చెప్పాడు.

"చాలా వున్నయి... చూసుకొండి!" అంటూ ఎర్రగా వున్న చెప్పులన్నిటినీ బయటకు తీశాడు.

"ఎంత...?" జరిగిన అనుభవం వెంటాడుతూంటే ముందుగానే అడిగింది లచ్చిమి.

"ముందుగాల సీకేవి కావాల్నో చూసుకో ...రేటు తర్వాత!"

"ఇదెంత...?" అన్నిట్లోకి ఎక్కువగా మెరుస్తున్న వాటిని చూపిస్తూ మళ్ళీ అడిగింది.

"నలభై ...ఛాలీస్! షాపులోకెళ్తే సూర్రూపాయలయితడి...!"

బిక్కచచ్చిపోయారిద్దరూ ఆ మాటలు వింటూనే. వాళ్ళ సందిగ్ధం గమనిస్తున్న అతడే మళ్ళీ అన్నాడు, "ఎంతిస్తారు...?" అని.


"నెత్తుటినీ, రగులుతున్న నిప్పులీ
నల్లగా మార్చాలని కు...

నవ సమాజాన్ని ఆశిస్తూ వ్రాసిన కవితలు. వాటికి బొమ్మలు

ప్రారంభం (కవితాసంపుటి)

పూర్తి ఆఫ్‌సెట్ ముద్రణ వెల : 3 రూపాయలు

ప్రతులకు :— బి. విజయరామిరెడ్డి
ప్లాట్ నం. 13, ఎల్.ఐ.సి. కాలని,
యూసఫ్‌గూడా, హైదరాబాద్–500 873.

సిటీ పబ్లిక్ స్కూలు
(ఇంగ్లీషు మీడియం)
విజయవాడ-8
L.K.G నుండి
10 వ తరగతి వరకు!
హాస్టలు, బస్సు సౌకర్యము కలదు!

"పదిగేను...!" అని చెప్పబోయి, ఆగిపోయాడు సత్తయ్య... బదులుగా, "ఒద్దులే.. పావే లచ్చిమీ!" అంటూ కదలబోయాడు.

"అరె! ఎంతిస్తవో చెప్పు...! ముప్ప యయిడియ్యి!" గట్టిగా అన్నాడు బండతను.

"ఒద్దు సారూ...!" అంటూ వెళ్ళబోతూన్న వాళ్ళను కదలనీయలేదు అతడు.

"పోనీ...సేర్! ముప్పయికి తీసుకో... మంచి మాల్! నీ పెండ్లాం యిష్టపడ్డది...!" పండ్లన్నీ బయటపెట్టి నవ్వుతూ అన్నాడు.

"ఒద్దు సారూ... అంత దరయి ఒద్దు!" చెవుల వెనక సన్నని చెమట పట్టి తడిగా అనిపిస్తూంటే, బెంబేలు పడిపోతూ తప్పించుకోబోయాడు సత్తయ్య. చుట్టుపక్కల వాళ్ళు తమనే చూస్తున్నారన్న విషయం గమనించినాక, పొత్తి కడుపులో ఒక విధమైన వత్తిడి ప్రారంభమయింది.

"సరె...! కొత్తగ పెండ్లి చేసుకున్నట్టున్నారు... నీ పెండ్లానికిని పచ్చీస్ కిస్త...!" చెప్పులను పాత న్యూస్ పేపర్‌లో చుట్టపెడ్తూ అన్నాడీ మారు ఆరోగ్యమైన అవయవాల పొందికతో నిండుగా వున్న లచ్చిమిని తినేసేలా చూస్తూ.

అప్పటికే ప్రక్కన వున్న మరో నాలుగు బండ్ల వాళ్ళు వారి సంభాషణ వింటూ లచ్చిమి వేపు వెకిలి చూపులు చూస్తున్నారు. ఏదో అనుకుంటూ అసహ్యంగా నవ్వుతున్నారు. యిక భరించలేకపోయాడు సత్తయ్య. లచ్చిమికయితే ఏ క్షణాన్నయినా స్పృహ తప్పేలా వుంది. భర్త పెనగ్గా నక్కింది భయంగా.

"క్యా! కిత్నాదేతారే! అరెవో...! అరె పటేల్... పైసలున్నాయిరా అసలు... అరెవో!" వెనకనుండి వినిపిస్తూన్న అరుపులు సూదుల్లా వెన్నును తాకుతూంటే పరుగెత్తినట్టుగా... అతి వేగంగా నడిచాడు సత్తయ్య భార్య చేయిపట్టుకుని.

"చెప్పులొద్దు... ఏమీ ఒద్దు... ఎల్లిపోదాం!" జనంలోంచి బయటకొచ్చాక రుద్ధ కంఠంతో అంది లచ్చిమి.

కడుపులో దేవినట్టయింది సత్తయ్యకు...ఆ మాటలు విన్నాక కళ్ళెత్తి భార్యవైపు చూడలేకపోయాడు.

"లచ్చిమీ...!"

"ఊఁ...!" భర్త మోచేతి వంపులో గువ్వలా ఒదిగి పడుకున్న లచ్చిమి సన్నగా మూలిగింది ఆ రాత్రి.

## టీవీ లెక్కలు

ఇం టిపర్ వ్యాక్ చేసే వ్యక్తి: మీకెప్పుడయినా 'సాల్వ్' చేయడానికి వీల్లేని లెక్క కనిపించిందా!

లెక్కల ప్రొఫెసర్ : రోజూ టి. వి వ్యాపార సందేశాల్లో చెప్పే లెక్క ఒకటి నాకే మాత్రం అర్థం కాలేదు. ఒక కంపెనీ వారు తయారు చేసే టాల్కమ్ పౌడర్ని నూటికి ఎనభయ్ శాతం వాడతారట! మరో కంపెనీ తయారు చేసే పౌడరు నూటికి తొంభయ్ మంది వాడతారట.

"కొన్ని రోజులు ఓపిక బట్టే...! దొర్సాని చెప్పులు పాతగయినంక ఎట్లనన్న ఆడుక్కొస్తే...!" ఆ మాటలు చెప్తూంటె గుండెకాయ నోటిలోకి వచ్చినట్టయింది.

"పో నీ లేవయ్య! గా సంగతి మర్సిపోయింక! రేపు సిన్మ సూద్దారి!" ఇంకా దగ్గరగా జరుగుతూ అంటూ, కళ్ళు మూసుకుంది

